విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

నేడు నగర 22వ మహాసభలను జయప్రదం చేయండి..

సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు

విశాలాంధ్ర-అనంతపురం : నగరంలోని గీత మందిర్‌లో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న సిపిఐ నగర 22వ మహాసభలు సభను జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పార్టీ మహాసభలలో ప్రజల సమస్యలపై చర్చించి పోరాటాలకు సిద్ధం కావడం జరుగుతుందనారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి.జాఫర్ సహాయ కార్యదర్శులు పి.నారాయణ స్వామి, సి.మల్లికార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

సీపీఐ తాడిపత్రి కార్యదర్శిగా చిరంజీవి యాదవ్ ఎన్నిక..

విశాలాంధ్ర-తాడిపత్రి : సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా చిరంజీవి యాదవ్ ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మాంగల్య ఫంక్షన్ హాల్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో మూడవ పట్టణ మహాసభలు నిర్వహించారు. అనంతరం సిపిఐ పార్టీ పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జి రాజారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలతో సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా చిరంజీవి యాదవ్, సహాయ కార్యదర్శులుగా శ్రీరాములు, నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పార్టీ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పత్రికా ముఖంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరల సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సిపిఐ జిల్లా నాయకులకు, నియోజకవర్గ, పట్టణ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల హక్కులను సాధించుకోవడానికి ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ పెద్దవడుగూరు మండల కార్యదర్శి వెంకట్ రాముడు యాదవ్ సిపిఐ నాయకులు శ్రీనివాసులు యాదవ్, నాగార్జున, రామాంజనేయులు, అబ్రహం పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలివ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి

విశాలాంధ్ర-కూడేరు: అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి డిమాండ్ చేశారు ఆదివారం చోళ సముద్రం గ్రామంలో. సిపిఐ మండలకార్యదర్శి.నారాయణమ్మ అధ్యక్షతన శాఖ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా శాఖ కమిటీని ఎన్నుకొన్నారు శాఖ కార్యదర్శిగా చిన్న భీమన్న, అధ్యక్షులుగా ఈశ్వరమ్మ సహాయ కార్యదర్శిగా. ముత్యాలన్నతోపాటు 13 మంది కమిటీలు సభ్యులను ఎన్నుకున్నారు. బి.కేశవరెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, నగర ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని చెప్పారని, ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. గ్రామ సచివాల యాల వద్ద, ఎమ్మార్వో, కార్యాలయం వద్ద దశలవారీగా ఉద్యమం చేయగా కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపిందన్నారు. ఇంతవరకు ఇచ్చిన దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మందికి స్థలాలు ఇచ్చినా అప్పట్లో ఇంటి నిర్మాణాలు చేపట్టలేదన్నారు. టిడ్కో ఇంటికి సంబంధించి 80 శాతం పూర్తి అయిందని ప్రభుత్వం సంవత్సరం కాలం గడుస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. టిడ్కో ఇంటి కోసం 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు బ్యాంకు నుంచి ఈ.ఎం.ఐ కట్టాలని ఒత్తిడి వస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు సంవత్సరం గడుస్తున్నా అమలు కాలేదన్నారు. పింఛన్ రూ. 4000 ఇస్తూ చాలామందికి కోత పెడుతున్నారన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నారు కానీ ఒక్క సిలిండర్‌కు మాత్రమే సబ్సిడీ వస్తుందన్నారు. తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు 1,500 ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీస్ ఇంతవరకు అమలు కాలేదన్నారు. రైతు సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున మాట్లాడుతూ మండలంలో ఉన్న సిపిఐ శాఖ మహాసభలు మరియు సిపిఐ 100 సంవత్సర వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అదేవిధంగా సిపిఐ మండల మహాసభ జులై 10వ తేదీ పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.. సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుల పెరుగు సంగప్ప. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ, సీనియర్ నాయకులు. రమణప్ప. మండల సహాయ కార్యదర్శి. మలరాయుడు సోలసముద్రం శాఖ సభ్యులు వరలక్ష్మి పద్మావతి లక్ష్మీదేవి. వన్నూరక్క తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక అద్భుతం

విశాలాంధ్ర-శింగనమల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థుల కలయిక వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల కలయికతో ఒకరికొకరు ఆప్యాయతతో పలకరించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్, దివాకర్ రెడ్డి, బంగారప్ప, శశి శర్మ, రాంభూపాల్ రెడ్డి, ఆదినారాయణ, చంద్రశేఖర్, మధుసూదన్ సమ్మేళనానికి హాజరై విద్యార్థులను దీవించారు.

కణేకల్ జెడ్పీ హైస్కూల్‌లో..

విశాలాంధ్ర-కణేకల్లు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన 25 సంవత్సరాల తర్వాత విద్యార్థుల కలయిక వైభవంగా నిర్వహించారు. ఈ లోకంలో స్నేహానికి మించిన ఐశ్వర్యం లేదని.. ఆపద సమయంలో గానీ కష్టాలలో ఉన్నప్పుడు మన స్నేహితులే ఆదుకోవాలని తెలిపారు, అనంతరం విద్యార్థిని విద్యార్థుల కలయికతో ఒకరికొకరు ఆప్యాయతతో పలకరించుకుని ఒక పండుగలాగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు, జ్ఞాపకాలు ఎన్నటికీ మరువలేమని తెలిపారు. పూర్వ విద్యార్థులు, సమ్మేళనానికి హాజరైన ఉపాధ్యాయులు విద్యార్థులను దీవించారు

బిల్లులు రాక ఉపాధి కార్మికుల ఇక్కట్లు

- ఆరు వారాల బిల్లులు పెండింగ్
- ఏమి తిని బతకాలని కూలీల ఆవేదన
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-శింగనమల : ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించక కడుపు మంటలతో అలమటిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ మండిపడ్డారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత 7 వారాలుగాపనిచేసిన కూలీలకు ఒక వారం బిల్లు మాత్రమే పడిందని, ఇలాగైతే కూలీలు ఏమి తిని పనిచేస్తారని ప్రశ్నించారు. గ్రామాలలో వ్యవసాయ పనులు లేక బిల్లులు వస్తాయని ఉపాధి హామీ పనులకువెళ్లి కష్టపడి పని చేస్తే ఆరు వారాలుగా బిల్లులు రాక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు అనేకంగా ఉన్నాయని, వారికి కూడా 200 రోజులకు ఉపాధి పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, రోజుకు రూ.700ల కూలి పెంచి, పనిముట్లు గడార్లు, గడ్డపారలు, మట్టిమోసే తట్టలు ప్రతి ఒక్క కూలికి అందించాలన్నారు. టార్పాలిన్ పట్టాలు, సౌకర్యం, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, డ్రిలాండ్ హార్టికల్చర్ ద్వారా పండ్లమొక్కలు నాటినవారికి కూడా బిల్లు రాలేదని, స్పందించకుంటే ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-అనంతపురం : ఈనెల 23వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని కలెక్టర్ వినోద్ కుమార్.వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకు రావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సప్‌లో, రిజిస్టర్ పోస్ట్ ద్వారా మీరిచ్చిన అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తేవాలన్నారు. జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీకోసం.ఏపీ.గోవ్.ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్) వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీల నమోదు స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

వైసిపి నాయకులు టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-గుత్తి: పట్టణానికి చెందిన వైసీపీ మాజీ కౌన్సిలర్ దాండియా షఫీ శనివారం 30 కుటుంబాలతో కలిసి వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు.వీరిని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,గుత్తి, పామిడి మండలం ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పార్టీ కండువా చేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాండియా షఫీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో గుంతకల్లు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి వైసీపీ నుంచి టీడీపీలోకి చేరమన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా, జక్కలచెరువు ప్రతాప్, దాండియా షఫీ, హాజీ మహబూబ్ బాషా (జామియా మసీదు మాజీ సెక్రెటరీ), డాక్టర్ షాకీర్, హాజీవలీ, ముల్లాబషీర్, షేక్షావలి,జాబిరుల్లా, రహమతుల్లా, పాల్గొన్నారు.

నీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రతను తొలగించండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: చిన్న బజార్, నవరంగ్ సినిమా హాల్, షాది ఖానా కాలనీలో ఉన్న నీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రతను తొలగించాలని పలువురు కాలనీ ప్రజలు, కాలనీ వెంబడి వెళ్లే బాటసారులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి ట్యాంకు వద్ద దాదాపు నెలలు కావస్తున్న మున్సిపల్ అధికారులు పరిశుభ్రం చేయడం లేదని వాపోయారు. గతంలో నీటి ట్యాంకుల వద్ద శుభ్రం చేయడానికి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో వార్డు మేస్త్రి ఉండేవారు. కానీ ప్రస్తుతం వార్డుకు ఒక సచివాలయం ఉండడంతో సచివాలయంలో శానిటరీకి సంబంధించి అధికారి ఉంటాడు. నిత్యం శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ శానిటరీ అధికారి వార్డు కాలనీలలో తిరుగుతూ పరిశుభ్రత పై పరిశీలిస్తూ ఉంటారు. కానీ ఈ కాలనీలో ఉన్న నీటి ట్యాంకి వద్ద ఉన్న అపరిశుభ్రత మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సచివాలయ శానిటరీ అధికారికి కనపడలేదని పలువురు ప్రజలు, ఆ కాలనీ మీదుగా వెళ్లే బాటసారులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. కావున ఇప్పటికైనా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ అధికారులు క్షేత్రస్థాయిన పరిశీలించి నీటి ట్యాంక్ చుట్టూ ఉన్న అపరిశుభ్రత తొలగించాలని ప్రజలు కోరుకున్నారు.

నాణ్యమైన విత్తనాల సేకరణకు రైతులకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-ఉరవకొండ : జాతీయ నూనె గింజల విత్తనోత్పత్తి పథకం కింద నాణ్యమైన విత్తనాలను సేకరించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వర అన్నారు. ఆదివారం చిన్న ముష్టురు గ్రామ సమీపంలో ఉన్న ఎయిర్ హౌస్‌లో ములగిరి పల్లి గ్రామానికి చెందిన రైతులకు రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వందమంది రైతులకు వేరుశనగ విత్తనం ఉచితంగా పంపిణీ చేశారు. జేడీ మాట్లాడుతూ ఈ పథకంలో ఉన్న రైతులు పండించిన పంటను తిరిగి రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి అమ్మకాలు చేయాలని అగ్రిమెంట్ చేసుకున్నామని, ఇది మార్కెట్ రేటు కంటే 200 ఎక్కువ కూడా ఉంటుందని తెలిపారు. వజ్రకరూరు మండలం వెంకటం పల్లి గ్రామంలో 50 మంది రైతులకు విత్తన పంపిణీ చేశామని, రైతు విత్తనం వేసిన రోజు నుంచి పంట కోసేంతవరకు కూడా వ్యవసాయ శాఖ అధికారులు వారానికి ఒకసారి పరిశీలించి పంట స్థితిగతులను తెలుసుకొని సరైన సలహాలు సూచనలు ఇచ్చి మందులు ఎరువులను సిఫారసు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, టీడీపీ మండల కన్వీనర్ భాస్కర నాయుడు టీడీపీ నాయకులు మోపిడి గోవిందు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరాంలకు నాయకుల కృతజ్ఞతలు..

విశాలాంధ్ర-రాప్తాడు : రాప్తాడు మండల టీడీపీ కన్వీనరు, ప్రధాన కార్యదర్శులుగా రెండవసారి ఎంపికైన రాప్తాడుకు చెందిన పంపు కురుబ పంపు కొండప్ప, ఎం.బండమీదపల్లి గ్రామానికి చెందిన దగ్గుబాటి శ్రీనివాసులు ఆదివారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరాంలను మండల నాయకులతో కలిసి గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రతిపక్షంలో ఎంపికైన వీరు టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ శ్రేణులతో కలిసి శాయశక్తులా కృషి చేశారు. అదేవిధంగా కన్వీనర్ ప్రధాన కార్యదర్శి పదవులకు ప్రతి మూడేళ్లకోసారి ఎంపిక చేస్తారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూస్తూనే క్షేత్రస్థాయిలో టిడిపిని బలోపేతం చేయడానికి అన్ని వర్గాల వారిని కలుపుకుని కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మిడతల శీనయ్య, తిరుపాలు, నరేష్, నాయకులు మరూరు గోపాల్, ఎర్రగుంట నారాయణస్వామి గంగలకుంట రమణ, కృష్ణ, బుల్లెట్ వెంకటరాముడు, నంబూరి నాగరాజు, పసుపుల బాబయ్య, సిసి రాము, రామనేపల్లి రాము, గంగాధర్, దండు కేశవజి తదితరులు ఉన్నారు.

శ్రీ సాయి క్రికెట్ టోర్నీ విజేత యాడికి పోలీస్ జట్టు..

మొదటి బహుమతిని అందించిన సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో గత 15 రోజుల నుండి శ్రీ సాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం అత్యంత దిగ్విజయంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, యాడికి ఎస్ఐ వెంకట రమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, స్టాంపు రైటర్ జూటూరు అబ్దుల్ రజాక్ హాజరయ్యారు. టోర్నీలో 60 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన యాడికి పోలీస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు సాధించగా అనంతరం బ్యాటింగ్ చేసిన పెద్దపప్పూరు జట్టు 93 పరుగులు సాధించి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. శ్రీ సాయి క్రికెట్ టోర్నమెంట్ విన్నర్స్ విజేతగా యాడికి పోలీసు జట్టు, రన్నరప్‌గా పెద్దపప్పూరు జట్టు ట్రోఫీలను అందుకున్నారు. మూడవ స్థానాన్ని యాడికి జూటూరు సర్దార్ జట్టు కైవసం చేసుకుంది. మొదట విజేత యాడికి పోలీసు జట్టుకు రూ.20వేల, ట్రోఫీని సర్దార్ అలీ ఆయిల్ మిల్ యజమాని యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ చేతుల మీదుగా అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పెద్దపప్పూరు జట్టుకు బిఎన్‌బివి ఎస్ ట్రేడర్స్ యాజమాన్యం పదివేల రూపాయలను ,ట్రోఫీని అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన యాడికి జూటూరు సర్దార్ జట్టుకు వై.పురుషోత్తం రూ.5 వేలను అందజేశారు. కార్యక్రమంలో జూటూరు బ్రదర్స్ ఇస్మాయిల్, అమీర్ భాష, మహబూబ్ రబ్బాని, సర్దార్, ఫిరోజ్, సోయాబ్, నిర్వాహకులు దస్తగిరి జక్కా నాగరాజు, గురు, హరి, రవి, అరుణ్, అంజి బాబు, నరేంద్ర, జాఫర్ రామాంజ నేయులు, రంగనాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-శింగనమల : ఆన్‌లైన్ బెట్టింగులకు, లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆది వారం విలేకరులతో మాట్లాడుతూ అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని ఆశ పడొద్దన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా ఎంతో మంది జీవితాలు దుర్భరంగా, చేజేతులారా నాశనం చేసుకుంటున్నారన్నారు. చాలామంది యువకులు అప్పులు చేసి బెట్టింగ్ యాప్‌ల వలన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందన్నారు. మండలంలో ఉండే యూట్యూబర్లు, బెట్టింగ్ ప్రమోషన్లకు దూరంగా ఉండాలని సూచించారు.

విశాలాంధ్ర కు అభినందనలు
ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి
దిన దినాభివృద్ధి చెందుతున్న
విశాలాంధ్ర దినపత్రిక 73 వ వార్షికోత్సవం సందర్భంగా
మండల అధికారులకు, గ్రామ ప్రజలకు
శుభాకాంక్షలు....
చంద్ర మౌలి గారు
డిప్యూటి ఎం.పి.డి.ఒ
కనేకల్ మండలం

మాజీ ఎమ్మెల్యేపై తెలుగు తమ్ముళ్లు ఫైర్

విశాలాంధ్ర-పామిడి : స్థానిక సంస్థ ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడానికి గుంతకల్ నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం నాయకులు అన్నారు. గుత్తి పట్టణంలో శుక్రవారం సంస్థాగత ఎన్నికలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తికి వచ్చి ఓ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు వైసీపీ కార్యకర్తలు మా పార్టీలోకి వచ్చేవారు ఉంటే రావచ్చు అని వచ్చే వారిని ఆపే నాయకుల తోకలు కత్తిరిస్తానని ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే వెంటరామి రెడ్డి సోషల్ మీడియా ద్వారా తన గతాన్ని మరచి మాట్లాడడం సిగ్గుచేటని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి, బొల్లు శ్రీనివాసన్ రెడ్డి, జింకల సంజీవ్ కుమార్, గౌస్ పిరా పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-తాడిపత్రి : రప్ప రప్ప నరుకుతామంటూ సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సజ్జలదిన్నె గ్రామ నివాసి దూదేకుల దస్తగిరి తన ఫేస్ బుక్ ఖాతాలో ఈనెల 20వ తేదీన 2029లో వైసీపీ అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరకుతామని ఒక వీడియోను తయారుచేసి తన ఫేస్‌బుక్ ఖాతాలో పెట్టారు. దీంతో రెండు పార్టీల మధ్య కార్యకర్తలని రెచ్చగొట్టి గ్రామంలో రాజకీయ విభేదాలు తలెత్తేలా చేసింది. సోషల్ మీడియాలో వీడియో పోస్ట్‌పై జగటి బాల సుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా దూదేకుల దస్తగిరిని(40) అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎస్సై ధరణి బాబు, పోలీసులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి



విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలో రాజేశ్వరి (27) అనుమానాస్పద మృతి చెందారు. పామిడి ఇన్చార్జి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు గుంతకల్లు మండలం అయ్యవారిపల్లికి చెందిన రాజేశ్వరికి పామిడికి చెందిన ఈశ్వర్ రెడ్డితో వివాహమయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ నిమిత్తం కువైట్‌కు శుక్రవారం బయల్దేరి వెళ్లారు. శనివారం ఉదయం పామిడిలో అనుమానాస్పదంగా తన కుమార్తె మృతి చెందిందని పోలీసులకు లిఖితపూర్వకంగా మృతురాలి తండ్రి రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. పామిడి ఇన్చార్జి సి.ఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ ఆదేశాల మేరకు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వాస్తవాలు తెలుసుకోకుండా వదంతులు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేములపాడు రామిజబీ మృతికి సంతాపం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో కో ఆప్షన్ సభ్యులు వేములపాడు షేక్షావలి వదిన వేములపాడు రామిజబీ గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తిరుపతి హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారు. ఆదివారం విషయం తెలుసుకొన్న వైసీపీ మండల సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు రమీజాబీ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, కోఆప్షన్ సభ్యులు వేములపాడు షేక్షావలి పాల్గొన్నారు.

డీఐపిఆర్‌ఓకు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓగా పనిచేస్తూ తిరుపతికి సాధారణ బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి దంపతులకు ఆదివారం వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించారు. డిఐపిఆర్ఓ, శ్రీమతి రేణుక దంపతులకు మెమెంటోలను అందజేసి వివేకానంద యోగ కేంద్రం గురువు ఆంజనేయులు, అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గురువు డా.శ్రీనివాస్, దివాకర్, డా.లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి డీఐపీఆర్ఓ మాట్లాడుతూ తమ జీవితంలో మర్చిపోలేని విధంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించడం పట్ల వివేకానంద యోగ కేంద్రం గురువులకు, యోగా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, ఇందులో వివేకానంద యోగా కేంద్ర యోగాసన అసోసియేషన్ స్పోర్ట్స్ అసోసియేషన్లు పాల్గొని సహకారం అందించడం పట్ల వివేకానంద యోగ, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్లను అభినందిస్తూ ఎం.రాజశేఖర్ రెడ్డిని, దివాకర్, వై.ఆంజనేయులను ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ యోగ సాధకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యోగ సాధకులు పరదేశి నాయుడు, మల్లికార్జున, గురుస్వామి, రమణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎంటిఎస్ ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సిలింగ్‌లో న్యాయం చేయాలి

ఎస్‌టియు అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం :

అతి తక్కువ వేతనంతో సుదూర ప్రాంతంలో పని చేస్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయులకు మున్సిపల్ పాఠశాలలో పనిచేసే అవకాశం కల్పించాలని జిల్లా ఎస్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శి ఎస్.రమణారెడ్డి, ఎస్.రామాంజనే యులు డీఈఓను కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎం టిఎస్ ఉపాయులకు హెచ్.ఆర్.ఏ, డిఏలు ఉండవు కనుక అధికారులు మానవాదృక్పదంతో సింగిల్ టీచర్ ఉన్న వేకన్సీలను, మండలానికి కనీసం పది చూపించి మున్సిపల్ పరిధిలోకి కూడా వారికి ఖాళీలు చూపించాలనోరారు. ఎస్‌టీయూ సంఘ తరుపున డీఈఓ ఎం.ప్రసాద్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వారు స్వస్థలం నుండి సుధూర ప్రాంతాలలో పని చేయడం ఇబ్బంది కరంగా ఉందని డిఇఒకు వివరించారు. అదేవిధంగా ఎంటిఎస్ ఉపాయులకు ఎస్‌టియు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని మీకు న్యాయం జరిగేల వరకు పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి..

విశాలాంధ్ర- పెనుకొండ: పెనుకొండ పట్టణం అంబేద్కర్ సర్కిల్‌లో ఆదివారం జులై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, పెనుకొండనగర పంచాయతీవర్కర్స్ యూనియన్ నాయకులు కరణ్ కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ నగర పంచాయతీ కార్మికులు అదేవిధంగా ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు చాలీచాలని జీతాలు ఇచ్చి కార్మికుల శ్రమశక్తిని దోచుకుంటున్నదన్నారు. 15 సంవత్సరాలు సర్వీస్ ఉన్న కార్మికుల అందరినీ పర్మనెంట్ చేయాలని, ప్రతి కార్మికుడిని 62 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేయాలి, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, కార్మికులు విధి నిర్వహణలో మరణించడం, శాశ్విత అంగవైకల్యం ఉన్న పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇవ్వాలని, మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మీటింగ్‌లో ఆమోదించిన 8 గంటల నుంచి 10 గంటలకు పెంచే జీవోను వెంటనే ఉపసహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా తెచ్చారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు మించి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేయడానికి పనిగంటలు పెంచడానికి జీవోలు తెచ్చారన్నారు. తన ఎన్నికల మేనిఫెస్టోలో కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న హామీని అమలు పరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేస్తున్నదని మండిపడ్డారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల ఆందోళన కార్యక్రమాలకు జులై9న దేశవ్యాప్తసమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు మనీ , గజేంద్ర, బావక్క, తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుడిని బడిలో చేర్పించే వారేరీ..?

అధికారుల్లో లోపించిన చిత్తశుద్ధి

విశాలాంధ్ర-కదిరి: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించి వారికి ఉచిత నిర్బంధిత విద్య అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకవచ్చారు.ప్రతి యేటా జూన్ -12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటాం.కానీ బాల కార్మిక వ్యవస్థలో లోపించిన చిత్తశుద్ధి కారణంగా పనుల్లో పసి మొగ్గలు నలిగిపోతున్నారు.కందికుంట నారాయణమ్మ కాలనీకి చెందిన శైలజకు 4గురు సంతానం.భర్త మృతి చెందడంతో ఆమె ఇళ్లలో పనులకు వెళ్తుంది.పెద్ద కుమారుడు మధ్యలో చదువు ఆపి పెళ్లిళ్లకు చేసే డెకరేషన్ పనులకు వెళ్తుంటారు.రెండో పిల్లాడు నవీన్ 5తరగతి బడి మానేసి ఉదయం సాయంత్రం వేళలో రోడ్డుకు ఇరువైపులా, మద్యం దుకాణాల వద్ద వాడి పడేసిన వాటర్ బాటిళ్లు యేరు కొంటూ వాటిని అమ్ముకొని తల్లికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఇలాంటి వారిని గుర్తించి బాధ్యతగా బడికి పంపా ల్సిన సంభంధిత అధికా రులు తమకేమి పట్టనట్లు వ్యవహరి స్తున్న తీరుపై పలువురు విమర్శిస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఐ ముందంజ

- ఘనంగా సిపిఐ మండల స్థాయి మహాసభలు
- సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల స్థాయి మహాసభలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. మా సభలు ప్రారంభానికి ముందు ధర్మవరం కూడలి నందు ఏర్పాటుచేసిన సిపిఐ జెండాను వేమయ్య యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారంలో సిపిఐ ఏ విధంగా ముందుం టుందో వివరించారు, ప్రజల కష్టాలను తీర్చడంలో, వారి హక్కుల కోసం పోరాటంలో సిపిఐ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు. భూ పోరాటాలలో సిపిఐ ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేసిందన్నారు. ఈ మహాసభ స్థానిక జాతీయ సమస్యలపై చర్చించడానికి ఒక వేదికగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు, మండల కార్యదర్శి బండల వెంకటేశు , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయిప్ప, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కార్మిక సంఘం మండల అధ్యక్షులు సన్న పెద్దన్న, నాగభూషణ, లక్ష్మీనారాయణ, సిపిఐ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఐఐసీ భూముల్లో అక్రమంగా మట్టి తరలింపు

- వేలకు వేలు ఆర్జిస్తున్న టిడిపి నాయకులు,....
- రోజువారి పేమెంట్‌లతో సరిపెట్టుకుంటున్న అధికారులు

విశాలాంధ్ర, చిలమత్తూరు : ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ వారు స్వాధీనం చేసుకున్న హబ్బు, గోకాడ భూములలో అధికార పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారు, ధనార్జనే ధ్యేయంగా రోజువారి పేమెంట్లతో ఏపీఐఐసీ వారి విలువైన భూములలో అక్రమముగా మట్టిని గ్రీన్ ఫీల్డ్ హైవేకు కాంట్రాక్టర్లతో ఒప్పందం చేసుకొని తరలిస్తున్నారు, ఈ ఒప్పందంపై పలువురికి ముడుపులు అందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం, ఆ భూముల్లో మట్టిని తరలిస్తున్న వైనంతో శెట్టిపల్లి పంచాయితీ పెద్దనపల్లి గ్రామ ప్రజలు ప్రశ్నిస్తుంటే వారిపై కేసులు పెడతామని అధికార పార్టీని అడ్డం పెట్టుకుని రెచ్చిపోతున్నారని సామాన్య నిరుపేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇటీవల ఆ గ్రామవాసి మట్టిని తరలించకూడదని వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతనిపై దౌర్జన్యంగా వాగ్వాదానికి దిగి గాయపరచినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. ఇది ఇలా ఉంటే ఈ తతంగంపై నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గ్రీన్ ఫీల్డ్ హైవేకి మట్టి తరలిస్తున్న విషయంలో పార్టీ నాయకులపై చురకలు వేసినట్లు సమాచారం, అంతేగాక పార్టీలో ఎవరైనా సరే అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించినట్లు నియోజకవర్గ నాయకులు చిలమత్తూరు మండల అధికార పార్టీ నాయకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ మట్టి దందాపై వ్యవహారం ఎంత వరకు వెళుతుందో వేచి చూడాల్సిందే.

ప్రజలే నా బలం, వారి సమస్యలే నా బాధ్యత

- మంత్రి సత్యకుమార్ యాదవ్
- అండర్-15 క్రికెట్ జట్టుకు ఎంపికైన గోపి చందనకు అభినందనలు..

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణంలోని ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో సత్య స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలు, అభిప్రాయాలు, వినతులు తెలియజేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతీ వినతిని ఓపికగా విన్న మంత్రి, ప్రజల గోడును ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రెండు కుటుంబాలకు రూ. 2,45,000/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇది ఎంతగానో ఉపశమనం కలిగించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఇదే కార్యక్రమంలో, ధర్మవరం పట్టణానికి చెందిన జె.గోపి చందన రాయలసీమ జోన్ అండర్-15 క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా మంత్రి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె ప్రతిభ, కృషి, మరియు ఆటపట్ల ఉన్న నిబద్ధత ఈ విజయానికి దారి తీశాయని కొనియాడారు. గోపి చందన భవిష్యత్ క్రీడా ప్రయాణానికి అవసరమైన సహాయాన్ని తక్షణమే అందిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి సత్య కుమార్ చురుకైన పాలన విధానం నమ్మకాన్ని కలిగించిందని హాజరైన వారు పేర్కొన్నారు.

ఆలయానికి రూ.50వేల విరాళం..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని సిద్దయ్య గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందమూరు రాజగోపాల్ రెడ్డి ఆలయ నిర్మాణం నిమిత్తం తన వంతుగా చందా కింద రూ.50,001 లను ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీకి నగదును అందజేశారు. ఈ సందర్భంగా జయ శ్రీ మాట్లాడుతూ ఆలయ నిర్మాణంకు ఓ భక్తుడిగా నారాయణరెడ్డి ఇవ్వడం నిజంగా శుభసూచకమని, ఆలయ కమిటీ తరఫున వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

ఆర్టీసీ సేవలను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-ధర్మవరం: బత్తలపల్లిలో గల ఆర్డిటి సంస్థ సేవలను తిరిగి పునరుద్ధరించేలా చర్యలు చేపట్టి ఆ సంస్థ భద్రతకు కృషి చేయాలని కోరుతూ శ్రీ సాయి రూరల్ వికలాంగుల మండల సమైక్య నాయకులు ఆక్టివ్ లీడర్స్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలోని మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డిటి సేవలు నిలుపుదల చేయడం, ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని, లేకపోతే వికలాంగులు, వారి కుటుంబ సభ్యులు, బడుగు బలహీన వర్గాల వారు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. విద్య, వైద్య, క్రీడా తదుపరి సదుపాయాలను కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ను తప్పకుండా చేయడానికి కేంద్ర మంత్రులతో మాట్లాడి అమలు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీ సాయి రూరల్ వికలాంగుల మండల సమైక్య నాయకులు, యాక్టివ్ లీడర్స్ పాల్గొన్నారు.

జీఓ నం 36ను అమలు చేయాలి..

ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో మున్సిపల్ ఆఫీసులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులందరికీ జీవో నెంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు అనిల్ కుమార్, బొగ్గు నాగరాజు కోరారు. ఆదివారం ఇంజనీరింగ్ కార్మికులతో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంజనీరింగ్ కార్మికులకు అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్కు అలవెన్స్ గాని కరువు బత్యముగాని ఏమి ఇవ్వడం లేదని, కార్మికులకు పనిభారం ఎక్కువైందని, కనీస వేతనాలు అడిగితే ఇచ్చే పరిస్థితి లేదని తెలపడం సమంజసం కాదన్నారు. అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులకు న్యాయమైన కోరికలను నెరవేర్చి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వేతనాలపైన వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కారం చేయాలన్నారు. ఈనెల 25వ తేదీ లోపల ప్రభుత్వం స్పందించాలని, లేనియెడల రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు సమ్మె తప్పదని తెలియజేశారు.

23న విస్తృతస్థాయి సమావేశానికి తరలిరండి ..

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్రంలోని తాడేపల్లిలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీందర్‌రెడ్డి అధ్యక్షతన విస్తృత సాయి సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లా కార్యవర్గ సభ్యులు తరలి రావాలని వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి సురేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్‌లో ఫారం పాండ్ నిర్మాణయిలో జరుగుతున్న అవినీతి, సర్పంచులకు కనీసం సమాచారం ఇవ్వకుండా రిజర్వేషన్ పాస్ చేయకుండా చేస్తున్న పనులు గురించి, పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన ఆందోళనకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చిస్తామన్నారు. ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం కార్యక్రమంలో అర్హత ఉన్నప్పటికీ సర్పంచులకు ఎంపీటీసీలకు అర్హులుగా పేర్కొనడం అన్యాయమని తెలిపారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున వైసీపీ పంచాయతీ విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని చెప్పారు.

జర్నలిస్టు పిల్లలకు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో అక్రిడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టు పిల్లలకు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఉంటుందని ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ పట్టణంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ అండ్ కార్పొరేట్ పాఠశాలల్లో తప్పనిసరిగా 50 శాతం ఫీజు రాయితీ కల్పించబడిందని తెలిపారు. ప్రైవేట్ అండ్ కార్పొరేట్ పాఠశాలలో ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని వారు తెలిపారు. ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పాఠశాల యాజమాన్యం డీఈవో ఉత్తర్వులను గౌరవించి, పాత్రికేయ పిల్లలకు చదువు విషయంలో 50 శాతం రాయితీ ఫీజు వర్తింప చేయాలని తెలిపారు. పట్టణ పాత్రికేయులు కలెక్టరు, డీఈఓకు, ఎంఈఓ లకు కృతజ్ఞతలను తెలియజేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ధర్మవరం : ఎంటిఎస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఏపీ యుఎస్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ యుఎస్ జిల్లా గౌరవ సలహాదారుడు అన్నం అరవిందు మాట్లాడుతూ ఎంటిఎస్ ఉపాధ్యాయులు బదిలీలు ఆపాలని పాత స్థలాలలోనే విధులు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎటువంటి సర్వీస్ బెనిఫిట్స్ ఉన్నాయో వాటిని మాకు కూడా కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేలా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఉపాధ్యాయురాలు

రూ.4 లక్షల విలువ చేసే బంగారం అందచేత

విశాలాంధ్ర-కదిరి: పది రూపాయలు దొరికితే పక్కన వారు చూడకుండా తమ జేబులో వేసుకునే రోజులు ఇవి. ఇలాంటి రోజుల్లో కూడా ఎంత విలువైన వస్తువైనా తనది కానిది నాకెందుకు అనుకోని బడి పంతులమ్మ పోలీస్ స్టేషన్ కు వెళ్లి బంగారు అందచేసి తన నిజాయితీని చాటుకుంది. బీడీ ఫ్యాక్టరీలో అకౌంటెంట్ గా పనిచేస్తున్న ఇజ్రాయల్ అలీ బైక్‌పై వెళుతూ వలిసాబ్ రోడ్డులో బ్యాగ్ జారిపోగ ఆయన గమనించలేదు. అదే సమయంలో అదే దారిలో వెళుతున్న జైన్ పాఠశాల పాధ్యాయురాలు విజయలక్ష్మి అటుగా వెళ్తున్న సమయంలో ఆమెకు బ్యాగ్ దొరికింది బాక్స్ తెరిచి చూడగ అందులో బంగారు గొలుసు (రూ.4 లక్షల) విలువ చేసే గొలుసును పోలీసులకు అప్పగించారు. డీఎస్పీ శివ నారాయణ స్వామి చేతుల మీదుగా ఇజ్రాయల్ అలీకి అందచేశారు. ఈకార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కురువ సంఘం ప్రధాన కార్యదర్శిగా రమేష్

విశాలాంధ్ర తాడిమర్రి : మండల పరిధిలోగల పిన్నదరి గ్రామపంచాయతీ కురుబ సంఘం నాయకునికి రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు రాష్ట్ర యువత అధ్యక్షుడు పాలెం కాటమయ్య సత్యసాయి జిల్లా యువత అధ్యక్షుడు గిరక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తాడిమర్రి మండలానికి చెందిన ముగ్గురికి కురువ సంఘంలో స్థానం దక్కింది. జిల్లా కురుబ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పిన్నదరి గ్రామానికి చెందిన గొంగటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులుగా బెల్ల పార్థసారథి జిల్లా కార్యదర్శిగా కత్తి నాగభూషణం కు పదవులు ఇచ్చినట్లు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ కురువ సంఘం కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయం చేస్తానని తెలిపారు

యోగాంధ్రకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కడం గర్వకారణం

- వైసిపి నేతలు సినిమా డైలాగులతో పబ్బం గడుపుతున్నారు
- నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: యోగాంధ్రకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కడం గర్వకారణమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి పాలనలో తన స్వలాభం కోసం రాష్ట్రాన్ని గంజాయి,మద్యం మత్తులో ఉంచారని తెలిపారు.ఇప్పుడు మాత్రం ఏపీ అభివృద్ధి చూసి ఓర్వలేక సినిమా డైలాగులతో పబ్బం గడుపుతున్నా రన్నారు.నరేంద్ర మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఒక సంవత్సర కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం..

విశాలాంధ్ర-కొత్త చెరువు : సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పనిచేసిన ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పీవీ మాధవకు ఆదివారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవమైన స్థానం ఉందని సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని సూచించారు. మాధవ ఇంత స్థాయికి ఎదగడానికి అయన భార్య కేశే పీవీ అనసూయమ్మ అని ఆమె ఏ లోకంలో ఉన్నా ఆత్మకు శాంతి చేకూరాలని, మాధవకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవితం గడపాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వం అధ్యక్షులు రఘురాం రెడ్డి ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్‌రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చంద్ర పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆర్మీకి విరాళం అందజేసిన విద్యార్థి

విశాలాంధ్ర-గోరంట్ల: తల్లిదండ్రులు తనకు పాకెట్ మనీగా ఇచ్చిన వాటిలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుని ఆ మొత్తాన్ని నేడు తన జన్మదినం సందర్భంగా ఏ.యస్.కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ యస్.ఏ.పి.యస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .ఏ.సూర్యనారాయణల సమక్షంలో తన వద్ద వున్నా కిడ్డీ బ్యాంకులో ఉన్న నగదును లెక్కించి రూ.3600 మొత్తాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు బదిలీ చేశారు. అలాగే కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో రామాంజనేయులు, హిస్టరీ లెక్చరర్, దామోదర్ రెడ్డి టీచర్, గంధం శ్రీధర్ లు పాల్గొన్నారు.

ధీరజ్ ఒక యువ ఆవిష్కర్త... ధీరజ్ 14 సంవత్సరాల వయస్సున్న ధీరజ్ అందరి విద్యార్థుల్లాగా పాఠశాలకు వెళ్ళడు. ఇంటి వద్దనే సొంతంగా చదువుకుంటూ తనకెంతో ఇష్టమైన కోడింగ్, యాప్ డెవలప్మెంట్, కొత్త కొత్త ఇన్నోవేషన్స్ మీద దృష్టి పెడుతూ ఇప్పటికే వాటిపై పూర్తి నైపుణ్యం సాధించాడు. ఇప్పటికే కోడింగ్‌లో 3 సంవత్సరాల అనుభవం కలిగి వున్నాడు. మరో రెండేళ్లలో సొంత స్టార్ట్-అప్ మొదలు పెట్టడమే లక్ష్యంగా తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పూర్తి స్థాయిలో కోడింగ్ మీదే దృష్టి పెడుతున్నాడు, ఇంత చిన్న వయస్సులోనే ఒక వైపు తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతూ ప్రకృతి పై తనకున్న మమకారాన్ని చాటుకోవడంతో పాటు ఇప్పటికే పలు మార్లు విరాళాలు సైతం అందించి దేశభక్తిని సైతం తెలియజేస్తుందన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలో ఎంజీఎం హైస్కూల్‌లో 1986-1987వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులలో ప్రస్తుతము మునిసిపల్ వైస్ పర్సన్‌గా డి.ఈ. రమేష్ కుమార్ బాధ్యతతో కూడిన స్థానంలో ఉన్నారని కొనియాడారు. అనంతరం ముద్దిరెడ్డి పల్లి, శ్రీనివాస ఐటిఐ కాలేజ్ వద్ద ఉన్న రూపా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంచారు. అలనాటి చదివిన చదువులు స్నేహితులతో గడిపిన తియ్యని జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. డాక్టర్ బాలాజీ, ఎస్.డి.జీ.ఎస్. కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, సైంటిస్ట్ శ్రీనివాసులు తదితరులు ఉద్యోగ, వ్యాపార తదితర రంగాల్లో స్థిరపడ్డారని తెలియజేశారు.

యువత పోరును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: పుట్టపర్తి కలెక్టరేట్లు వద్ద సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం వైసీపీ జిల్లా కార్యదర్శి లోకేష్, వైకాపా జిల్లా యువజన విభాగం జాయింట్ కార్యదర్శి వైయస్ సర్పంచ్ దొమ్మరహట్టి రవికుమార్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి తక్షణమే ఇవ్వాలని కోరారు. నియోజకవర్గంలోని ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు, నియోజకవర్గ అధ్యక్షులు,మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు,మండల కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు ఉదయం 8:30 కి మడకశిరకు చేరుకుంటే నియోజకవర్గ సమన్వయకర్తతో జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి బయలుదేరాల్సి ఉంటుందన్నారు.

వడ్డెర సంఘం మండలాధ్యక్షుడిగా రమణప్ప

విశాలాంధ్ర- అమడగూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన వడ్డెర కుల సమావేశంలో నూతన కమిటీకి మండలంలోని 10 గ్రామ పంచాయతీలలోని వడ్డెర కులస్తులు ఏ.కొత్తపల్లికి చెందిన దొనకొండ రమణప్పను మండలాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వెంకటరమణ, గౌరవాధ్యక్షునిగా అమర్నాథ్, జి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా తిరుపాల్, జయరాం, గుర్రంకొండ రవీంద్ర, రాము, రామప్ప, కమిటీ సభ్యులుగా సోమశేఖర్, నాగార్జున, ఎం మంజుల లక్ష్మన్న, పూజారి జయచంద్ర లు నియామకమయ్యారు. వడ్డెర హక్కుల సాధనకు శాయశక్తుల కృషి చేస్తానని వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.

టీడీపీ మండల కన్వీనర్‌గా తిప్పేస్వామి

విశాలాంధ్ర-ఆగళి : ఆగళి టీడీపీ మండల కన్వీనర్‌గా మధూడి తిప్పేస్వామిని పార్టీ అధిష్టానం ప్రకటించింది. 3 దఫాలుగా మండల పార్టీ కన్వీనర్‌గా మండలంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు. ఇటీవల మడకశిరలో కార్యకర్తలు సమావేశం నిర్వహించి కన్వీనర్ నియామకానికి సంబంధించి అభిప్రాయ సేకరణ జరిపిన విషయం తెలిసిందే. మండలంలో ప్రధానంగా ఇద్దరి మధ్య పోటీ ఉండగా నియోజకవర్గం లో సామాజిక సమీకరణలో భాగంగా బోయ సామాజిక వర్గానికి చెందిన మధూడి తిప్పేస్వామిని మండల పార్టీ కన్వీనర్‌గా పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించండి

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న మాకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. ఉపాధి కూలీలు పేర్కొన్నారు. తమ కుటుంబ పోషణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ విషయంపై ఏపీఓ జగదీష్‌ను విశాలాంధ్ర విచారణ కోరగా మండల వ్యాప్తంగా ఇప్పటికే కూలీలకు మే నెల వరకు వేతనం వారి బ్యాంక్ ఖాతాలో జమ అయ్యిందని త్వరలోనే మే జూన్‌కు సంబంధించిన ఆరు వారాల కూలీలకు త్వరలోనే వారి బ్యాంక్ ఖాతాలో జమవుతుందని తెలిపారు.

కల్టివేటర్ కింద పడి విద్యార్థి మృతి..

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి రాగి మేకల పల్లి గ్రామంలో ఆదివారం నరసింహ పొలంలో ట్రాక్టర్ కల్టివేటర్‌తో తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా 8వ తరగతి చదివే కైలాస్ (13) ప్రమాదవశాత్తు కల్టివేటర్ కిందపడి తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యం..

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజల ఆరోగ్యమే ఆలయ సంఘం లక్ష్యమని క్యాంపు చైర్మన్ డివి. వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఆదివారం పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 112వ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహించారు. క్యాంపు చైర్మన్ డివి వెంకటేశులు (చిట్టి), దేవాలయ అధ్యక్షులు బంధనాదం రమణ మాట్లాడుతూ శిబిర దాతలుగా కీర్తిశేషులు బంధనాథం నారాయణస్వామి జ్ఞాపకార్థం ధర్మపత్ని బంధనాతం లక్ష్మీదేవమ్మ వారి కుమారులు బంధనాదం వెంకటరమణ అండ్ బ్రదర్స్ నిర్వహిం చడం పట్ల (ఆలయ అధ్యక్షుడు) ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. డాక్టర్ వివేక్ కుల్లాయప్ప-దంత వైద్యులు, డాక్టర్ జై దీప్ నేత గ్యాస్ట్రో అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్- హైదరాబాద్, డాక్టర్ పి.సతీష్ కుమార్-ఎముకల వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్. విటల్- దంత వైద్యులు, డాక్టర్ ప్రణయ్-చెస్ట్ నిపుణులు, డాక్టర్ వినయ్ లు రోగులకు వైద్య చికిత్సలను అందించారు. 285 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు మందులను ఉచితంగా ఇచ్చారు. ప్రతినెలా చివరి ఆదివారం ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి సిరివెన్నెల రాధాకృష్ణ, జి.ఆదినారాయణ,సహకార దర్శి బండి నాగరాజు, సభ్యులు మేకల శివయ్య, బండి ఆంజనేయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 23, జూన్ 2025

(ఫైల్ ఫోటో)

ఉపాధిలో భారీ దోపిడీ..!

- వీడియోతో బట్టబయలైన ఉపాధి ఉద్యోగుల అవినీతి
- అక్రమాలపై విస్తుపోతున్న ప్రజలు
- మస్టర్ల మాయాజాలంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : గ్రామీణ ప్రజల వలసలను అరికట్టి ఉన్న ఊర్లోనే ఉపాధి కల్పించాలని ఎంతో మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. అడిగిన వెంటనే పని కల్పించేలా బాధ్యత తీసుకోవాల్సిన ఉపాధి ఉద్యోగులు పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉండే మేటిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో కలిసి ప్రజాధనాన్ని ఎలా లూటీ చేయాలా అని కొందరు ఉపాధి ఉద్యోగులు చర్చించుకోవడం మండలంలో హల్ చల్ చేస్తున్నది.అవినీతి అక్రమాలకు ఎలా పాల్పడాలో ఉద్యోగులే ఇలా శిక్షణ ఇస్తారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారు. నాలుగు రోజుల కిందట మండలంలోని ఓ గ్రామంలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన మద్యం విందులో పని వేళల్లో ఉపాధి ఉద్యోగులు పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. మద్యం నిషాలో ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి ఉద్యోగులు తాము చేస్తున్న నిర్వాహకాలపై నిజాలను కక్కేసారు.ఉపాధి పనులకు రాకున్నా మస్టర్లలో ఎలాహాజరు వేసి దోచుకోవాలో చర్చించారు. పొరపాటున తాము చేస్తున్న అవినీతి అక్రమాలు బయటికి వస్తే ఎలా వాటి నుండి బయటపడాలో కూడా చెప్పారు. అందులో విచారణకు వచ్చేది ఇక్కడ ఉన్న ఉద్యోగులే అని విచారణ సాగుతుంది కానీ ఎప్పటికీ పరిష్కారం కాదని తామే అండగా ఉంటాం అంటూ అభయం చెప్పారు. వీడియోలో సంభాషలను బట్టి మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున మాస్టర్ల మాటున భారీ దోపిడీ జరిగినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి పనికి రాకున్నా చాలా మంది మేటిలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉపాధి ఉద్యోగులతో కుమ్మక్కై ఉపాధి పనికి హాజరవేసినట్లు ఇందులో భారీ అవినీతి జరిగి నట్లు ఆయా గ్రామాల ప్రజల ఆరోపిస్తు న్నారు. కొందరు బెంగుళూరు, హైదరాబాద్‌లతో పాటు మండలంలోని రాంకో, అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లతో హాజరు వేసి అవినీతి చేసినట్లు తెలుస్తున్నది. మస్టర్లలో ఒక కుటుంబంలో ఒకరు ఉపాధి పనికి వెళితే ఆ కుటుంబంలో ముగ్గురు నలుగురు హాజరు పడినట్లు ఆరోప ణలు వెలువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ఇప్పుడు జరిగిన ఉపాధి పనులకు 50శాతం మంది మాత్రమే ఉపాధి పనికి వెళ్తే 100శాతం హాజరు చూపిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో చాలా మంది కుమ్మకు కావడంతో పని ప్రదేశానికి వెళ్ళని వారికి కూడా బ్యాంక్ అకౌంట్లో ఉపాధి వేతనాలు పడుతున్నయని చెబుతున్నారు. నిజాయితీగా ఉపాధి పనికి వెళ్లిన కూలీలకు, పనికి వెళ్ళని వారి బారం కూడా పడుతున్నదని, అదనంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. వీడియో ద్వారా ఉపాధి పనులలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు బట్టబయలు కావడంతో ఉన్నత అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ఉపాధి అధికారులను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - డోన్ : ఉపాధి కూలీల కడుపులు కొట్టి విందులు చేసుకుంటున్నా కొలిమిగుండ్ల గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయ ఉద్యోగస్తులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని గ్రామీణ ఉపాధి కార్యాలయంలోని పనిచేసే ఉద్యోగులు విధుల సమయంలో విందుల పేరుతో తప్ప... తాగి చిందులు వేయడము దుర్మార్గమని ఇలాంటి వారిని ప్రభుత్వ ఉన్నత అధికారులు జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి అందుకు బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వ్యాకస జిల్లా అధ్యక్షుడు కె.రాధాకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. నారాయణ ఆదివారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు అంతు లేకుండా పెరిగిపోయాయని, అందుకు ఉదాహరణ కొలిమిగుండ్ల మండలంలోని గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన విందుకు వారు విధులు చేయాల్సిన సమయంలోనే మద్యం సేవించి చిందులు వేయడం ఆ దుశ్యాలు సోషల్ మీడియాలో వీడియో హల్చల్ చేయడము ఏమిటనని ప్రశ్నించారు. అధికారులు తమను ఏమి చేయలేరని లెక్కలేని తనంతో ఉపాధి కూలీలకు కడుపు కొట్టే రీతిలో జేసిబి పనులు చేపించి ఉపాధి కూలీలతో పనులు చేపించినట్టు లెక్కలు చూపి వచ్చిన డబ్బుతో ఇలా మద్యం సేవించడం పై అధికారులు కూడా ఏమి పట్టించుకోక పోవడముతో... ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు.వెంటనపై స్థాయి అధికారులు జరిగిన సంఘటనపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్మిస్తామని అధికారులను హెచ్చరించారు.

ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామ సమీపంలోని కొండయ్య బావి వద్ద దిచక్రవాహనంపై వెలుతున్న వారికి వెనుకవైపు నుంచి వచ్చి కారు ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన ఆదివారం మద్యాహ్నం చోటు చేసుకుంది. మండంలోని డి పనిపెంటకు చెందిన వెంకటేశ్వర్లు, గొడిగనూరు గ్రామానికి చెందిన సుదర్శన్లు ఇద్దరు వరుసకు బావాబామర్దులు. ఇద్దరు ద్విచక్రవాహనంలో దాగలమర్రి పట్టణానికి వచ్చి పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరారు. గొడిగనూరు సమీపంలోని కొండయ్యబావి వద్దకు చేరుకోగానే అదే మార్గంలో బ్రహంగారి మఠం నుంచి ఆహోబిళం వెలుతున్న టీజీ 32 6061 నంబరుగల కారు వెనుకవైపు ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికి పట్టణంలోని కేరళ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. తీవ్రంగా గాయపడ్డ ఇరువురుని మెరుగైన చికిత్సకై నంద్యాల వైద్యశాలకు తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

నాటు సారా జోలికి వెళ్ళకండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : నాటు సారా, బెట్టింగ్,జూదం తదితర

అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని సిఐ రమేష్ బాబు తెలిపారు. ఆదివారం మండలంలోని మీర్జాపురం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ఎస్సై గోపాల్, పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. గ్రామంలో అనుమానితుల ఇండ్లు,కలాలతోపాటు, నాటుసారా అంగళ్ళు, బెల్ట్ షాపులు నిర్వాకుల ఇండ్లను తనిఖీ చేశారు. అనంతరం రామాలయం వద్ద నాటుసారా, బెట్టింగ్స్,ఆన్లైన్ గేమ్స్, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఆయన అవగాహన కల్పించారు. మద్యపా ననికి దూరంగా ఉండాలని, వాటి వ్యసనానికి గురైతే శారీరక మానసిక ఆరోగ్యాలతో పాటు కుటుంబం ఆర్థిక కష్టాలకు గురైతుందని తెలిపారు. గ్రామాలలో నాటుసార విక్రయించిన,బెల్ట్ షాపులు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరం గా ఉండి పిల్లలను బాగా చదివించుకుని అభివృద్ధి చెంది ప్రశాంతంగా జీవనం సాగించాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న ఘర్షణలకు దిగకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. అవగాహన సదస్సులో ఏఎస్ఐ నాయక్, గ్రామస్తులు రామ్మూర్తి, దస్తగిరి, శ్రీరామ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అహోబిలం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌ను ఆదివారం నిర్వహించారు. ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధరురెడ్డి, శిరివెళ్ల సీఐ దస్తగిరి బాబుతో పాటు చాగలమర్రి, దోర్నిపాడు, శిరివెళ్ల పోలీస్ స్టేషన్లకు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5మోటార్ సైకిళ్లు మరియు ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10లీటర్ల సారా సీజ్ చేశారు. అహోబిలం గ్రామంలోని రౌడీషీటర్లు, అనుమానితుల నివాసాల్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ప్రజల భద్రతను బలోపేతం చేయడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం, శాంతి భద్రతల పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా నిర్వహించా మన్నారు. అహోబిలం ప్రముఖ పుణ్యక్షేత్రమని అలాంటి క్షేత్రంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించమన్నారు.

షికారి పేటలో నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - నందికొట్కూరు : జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా ఆదేశాల మేరకు ఎస్‌డిపిఓ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నందికొట్కూరు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది క్యూ ఆర్ టి సిబ్బంది సహాయం తో పట్టణంలోని శిఖరిపేటలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేసి విస్తృతంగా దాడులు కొనసాగించి శిఖరి అవర్ సింగ్ తండ్రి తన్సింగ్ ఇంటి బయట 50 లీటర్ నాటు సారాయి స్వాధీనం చేసుకొని 200 లీటర్లు ఊటను ధ్వంసం చేసి తయారీ సామాగ్రిని స్వాధీనంలోకి తీసుకోని అతనిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

నిఘా వ్యవస్థలో నూతన టెక్నాలజీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని 40వ జాతీయ రహదారిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ లు ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు. డిఐజి, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలు వాహనాలను తనిఖీలు చేశారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమాలు పాటించాలని సురక్షిత ప్రయాణం చేసి సకాలంలో గమ్యం చేరుకోవాలని వాహన దారులకు రహదారి నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పేరయ్య యాదవ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు సైతం అనుభవించాల్సి వస్తుందని మద్యం తాగి డ్రైవింగ్ చేయడం వల్ల రహదారి ప్రమాదాలు సైతం అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులకు వాహన డ్రైవర్లకు సూచించారు. రానున్న అతి కొద్ది రోజుల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి కొన్ని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలు రంగంలోకి దిగాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో హైవే సర్వీస్ రోడ్ల వెంట డ్రోన్ కెమెరాలు వెంటాడుతున్నట్టు స్పష్టం చేశారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక టెక్నాలజీ రావడం వల్ల రానున్న రోజుల్లో నేరాలకు పాల్పడేవారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కారణం అయ్యే వారు క్షణాల్లో దొరికిపోతారని అన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటం విజయవంతం

విశాలాంధ్ర - నంద్యాల : మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలోని పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై ఉద్యమానికి బాసటగా నిలిచి,ప్రత్యక్ష ఆందోళనలో సీపీఐ మండల సమితి నాయకత్వం పాల్గొన్నారు. పాణ్యం సిమెంట్స్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో కార్మికుల చర్చలు సఫలం కావడంతో సుమారు 19రోజుల ఉద్యమం విజయవంతం అయింది. ఈ సందర్భంగా సిమెంట్ నగర్ ఫ్యాక్టరీ కార్మికులు మోజస్, రామసుబ్బయ్య, అక్తర్, రంగన్న, వాసు, రామాంజనేయులు, శ్రీనివాసులు, నాయుడులు ఆదివారం బేతంచర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి భవిష్యత్తులో కూడా సీపీఐ పార్టీగా కార్మికులకు అండగా ఉండాలని కోరారు.కార్మికుల ఉద్యమం విజయవంతం కావడంతో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మండల కార్యదర్శులు ప్రదీప్, మధు, నాయకులు సాయి, కార్తీక్ లు ముందుగా కార్మికులకు ఉద్యమ శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిరంతరం కార్మికులకు అండగా ఉంటామని స్థానిక యువతకు 80శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాల ఇచ్చే వరకు స్థానిక నిరుద్యోగ యువతతో పోరాటం సాగిస్తామని తెలిపారు.

సమస్యలపై పోరాటం : సీపీఐ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ ప్రజా పోరాటాల వేదికగా సీపీఐ కొనసాగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబులు అన్నారు. శనివారం సీపీఐ సిద్దేశ్వరం గ్రామ శాఖ మహాసభ నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య,జిల్లా నాయకులు రమేష్ బాబు హాజరై గ్రామంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పేదలకు ఇల్లా స్థలాలు, ఇల్లు రేషన్ కార్డు, పెన్షన్ కాకుండా కూడు గూడు విద్య వైద్యం అందించాలనే నినాదంతో భవిష్యత్ పోరాటాలకు సిపిఐ సిద్ధపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక సమస్యలతో ఇబ్బందులకు గురి అవుతున్నారనీ ఉండడానికి ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ బాడుగలు కట్టలేక బాధపడుతూ ఉన్నారన్నారు. తక్షణమే చాబోలు సిద్దేశ్వరం గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలు జూపాడు బంగాలో కేటాయించాలన్నారు. సిద్దేశ్వరం, భాస్కరపురం, లింగాపురం గ్రామాల మెట్ట ప్రాంతాలకు కృష్ణ నది జిల్లాలు అందించాలన్నారు. సొంత ఇల్లు ఉన్నవారు ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు నివసిస్తూ కాలం వెళ్ళబుచుకుంటూ జీవిస్తున్నారు. సిద్దేశ్వరం గ్రామ ప్రజలకు సిసి రోడ్లు తక్షణమే వేయాలన్నారు.ఉన్న గ్రామ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ముందుండి పోరాడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రాజు,సోమన్న,దేవదానం, శ్రీనివాసులు, బాల యేసు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రవికృష్ణ సేవలు వెలకట్టలేనివి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలకు డాక్టర్ రవికృష్ణ సేవలు వెల కట్ట లేనివని లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో నంద్యాల లయన్స్ క్లబ్ వార్షిక సర్వసభ్య సమావేశంలో డాక్టర్ రవికృష్ణకు సభ్యులు ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ అభినందన కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక, క్రీడా సేవలను అభినందిస్తూ, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి కందుకూరి రంగస్థల పురస్కారం, ఐఎంఏ జాతీయ సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు గజమాల, తలపాగా, శాలువలు,జ్ఞాపికలు అందించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ సంస్థల మాజీ చైర్మన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, కళారాధన ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి రవి ప్రకాష్,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రవికృష్ణ గత 30 సంవత్సరాలుగా వైద్యునిగా విశిష్ట సేవలు అందించడమే కాకుండా కళారాధన ద్వారా కళా సాంస్కృతిక సేవలు, లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ద్వారా దివ్యాంగుల సేవా కార్యక్రమాలు, ఐఎంఏ ద్వారా వైద్య శిబిరాలు, పలు క్రీడా సంఘాల ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ నంద్యాలకు,నంద్యాల ప్రజలకు చేసిన సేవలు వెలకట్ట లేనివన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ తన కళారంగ, సామాజిక సేవలు, క్రీడా కార్యక్రమాలు, దివ్యాంగుల సేవలను నిరంతరం కొనసాగిస్తానని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ గురు రాజా స్కూల్ డైరెక్టర్ షావలిరెడ్డి, బవిరిసెట్టి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, కసెట్టి వేణు మాధవ్, రవి ప్రకాష్, ఆంజనేయులు గుప్తా, బైసాని రమేష్, కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు, రావుస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, శ్రీరామ డిజిటల్స్ చంద్రమోహన్, బాబురావు, ఇమ్మడి రామకృష్ణుడు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడుకి చేయూత : ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల నియోజకవర్గంలోని మిట్నాల గ్రామానికి చెందిన వేమూరి భాస్కర రావు షుగర్ తీవ్రత కారణంగా ఒక కాలిని తొలగించాల్సి వచ్చింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయనకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 71,352 చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ఆదివారం అందజేశారు. వికలాంగ పింఛన్ మంజూరు, అవసరమైన సహాయక పరికరాల పంపిణీపై హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాస్కర రావు, వారి సతీమణి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్, ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం, మనసు ప్రశాంతత అవుతుందని అందువల్ల ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోవడం మంచిదని ప్రముఖ యోగా గురువు, ఉపాధ్యాయులు వెంకటాద్రి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం రోటరీ క్లబ్ సమావేశం రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు వెంకటాద్రిని రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ శాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యులు అందరూ కలిసి తనను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాస్ట్ ప్రెసిడెంట్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ శంకర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు బాలిరెడ్డి, శబరీష్ సత్యనారాయణ, పేరూరు విజయ్ కుమార్, పోలేపల్లి సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది సుబ్బారెడ్డి, బైసాని రవి ప్రకాష్, మాటీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు పట్టణంలో దారుణం

ఆరేళ్ల బాలికపై అత్యాచారం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంనకు చెందిన ఆరేళ్ళ బాలికపై అదే గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలుడు అత్యాచారం చేసిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలికకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులకు అత్యాచార ఘటన విషయాన్ని బాలిక తెలిపింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్ కుమార్ రెడ్డి బాధితులను విచారించి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

నందమూరి నగర్ సీపీఐ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: సీపీఐ పట్టణ సమితి శాఖా మహాసభలలో భాగంగా ఆదివారం నందమూరి నగర్ శాఖ మహా సభ హుస్సేన్నా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశనికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరయ్యారు. నందమూరి నగర్ శాఖ నూతన కమిటీని 11మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా ఎస్ హుస్సేన్నా, సహాయ కార్యదర్శులుగా ఓబులేసు నాయక్‌ను ఎన్నుకున్నట్లు నాయకులు ప్రకటించారు.

ఆధ్యాత్మిక చింతనతో మనశ్శాంతి : మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా మనశ్శాంతి చేకూరుతుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం రవ్వలకొండలో వెలసిన శ్రీ పూదోట లింగావదూత స్వామి ఆరాధన మహెూత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆరాధన మహెూత్సవాలకు బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బిసి రాజారెడ్డి పూదోట లింగావదూత స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతియేటా పూదోట లింగావధూత స్వామి క్షేత్రంలో ఆరాధన మహెూత్సవాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పాణ్యం : టిప్పర్ బైక్‌ను ఢీకొనడంలో వ్యక్తి మృతి చెందడం జరిగిందని ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివారం మార్కెట్ యార్డ్ సమీపంలో గల ఫ్లైఓవర్‌పై నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొనడంతో తలకు రక్తస్రావం జరిగి పాణ్యం గ్రామానికి చెందిన నల్లబోతుల రాంభూపాల్ (40)అనే వ్యక్తి మృతి చెందడం జరిగిందన్నారు. మృతుడు రాంభూపాల్ డోజర్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. మృతుని భార్య రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు కలరు

మరిన్ని వార్తలు E-PAPERలో